# ప్రేమ కానుక

ప్రియమైన శ్రీవారికి మీ ప్రాణసఖీ....స్వప్న.... ఇక్కడ నేను .... ఈ మాటలు పూర్తి చేయలేక పోయింది స్వప్న. చేతిలోని కలం జారి టేబిలు మీద పడిపోయింది తెల్లకాగితం ఇంకా తనపై ముత్యాల్లాంటి అక్షరాలు వ్రాయమంటూ, స్వప్న దగ్గరగా ఎగురుతూ ఉంది. ఎలా అయినా ఈ లేఖ పూర్తి చెయ్యాలి. శ్రీవారు తనకు అప్పుడే నాలుగు లేఖలు వ్రాసారు. తాను జాబు వ్రాయ లేకపోయింది. నిన్నటి లేఖలో జాబు ముచ్చట్లలో నన్ను మరిచిపోయావా స్వప్నా! అని ఆమాటే రాసాడు. ఆవిషయం గుర్తుకు రాగానే స్వప్న హృదయంలో అగ్ని పర్వతం నిట్టూర్పుల పోగలను విడిచింది. అవును, అతను అలా ఊహించటంలో తప్పేముంది తను నిజంగా అలాంటి మాటతోనే ఉత్తరం పూర్తి చెయలి. హృదయాన్ని చిక్కబట్టింది స్వప్న. లేని బిగువు తెచ్చుకొని బాబు ముచ్చట్లు ఏవేవో శ్రీవారికి రాసింది. ఉత్తరం ముగించి పోస్టు చేయడం కోసం పనిమనిషిని కేకేసింది. అది వచ్చేదాక ఈ లేఖ ఇక్కడే వుంటే నువ్వు చించేయకుండా వుంచగలవా! తనమనస్సు వేసిన ప్రశ్నకు జవాబుగా లేఖ తీసికొని యింటేదురుగా వున్న పోస్టుబాక్సు దగ్గరకు పరుగెత్తింది వణుకుతున్న చేతులతో పోస్టుచేసి వచ్చిన స్వప్న ఆలోచిస్తూ మంచం మీద పడుకుంది. తనెంత వద్దనుకుంటున్నా ఆలోచనలు తనని విడిచి పెట్టడం లేదు. తనెందుకలా చేస్తున్నది ? ఈ అగ్ని పర్వతాన్ని గుండెల్లో ఎంతకాలం దాచుకోగలదు. అనుక్షణం అది కక్కేపోగలకు,

సెగలకు తనేల తట్టుకొగలదు ? అది ఎదో ఒక క్షణన పగిలి తన జీవిత నందన వదాన్ని దహించివేస్తే ? ఆ తలపుల ధాటికి తాళలేక పోయింది స్వప్న. ఎలాగైన ఈ ఆలచనల నుంచి తన మనస్సును మరల్చుకోవాలి. స్వప్న మంచం మీదనుంచి లేచింది పెరెటిలోనికి వెళ్ళి ముఖం కడుక్కుంది. చల్లని నీళ్ళు ముఖం మీద పడగానే హాయని పించింది స్వప్నకు. ముఖం కడుక్కొని పౌడరద్దుకుంది నిలువుటద్దం దగ్గర నిలబడి తిలకం దిద్దుకుంది. అద్దంలో తన రూపం కనపడగానే స్వప్న మనస్సు అదోలా అయిపోయింది. మునపటి లావణ్యం తనలో తగ్గిపోతున్నా యేమో అని పించింది. నీరసంగా, నిశ్శత్తువుగావుంది. తనలా వుంటే సుధాకర్ ఒక్క క్షణం వురుకుండేవాడు కాడు. తను ఇలాగే భాధపడుతూ రోజులన్నీ గడిపెసే సుధాకర్ వచ్చేసరికి తను ఎలా వుంటుంది ? తన సుధాకర్ ఎక్కడ వున్నా అతని కోసం తను అందంగా వుండాలి అలా తలుచుకొనే సరికి స్వప్న ముఖంలో చిరునవ్వులనే చిరుదివ్వె వెలిగింది. బట్టలు మార్చుకొని గంటలో వచ్చేస్తాను. నువ్వు యింట్లోనే వుండు అని పనిమనిషికిచెప్పి బీచికి బయలుదేరింది స్వప్న. బీచిలో కూర్చున్న స్వప్న మనస్సుకు ఆ వాతావరణం ఆహ్లాదాన్ని కలిగించింది. తన మనస్సులో చెలరేగుతున్న అలజడంతా మాయమై పోయినట్టనిపించింది. చీకటిపడేంత వరకు అలాగే వుండిపోయింది. ప్రశాంతమైన మనస్సుతో యింటికి చేరుకుంది. తన మనస్సు ఏ పరిస్థితుల్లో దూరంగా వుండాలను కుందో అదే పరిస్థితి తన హృదయాన్ని అల్ల కల్లోలం చేస్తున్నది. ఈ వుత్తరం కూడ శ్రీవాణి దగ్గరనుంచే,

ఆయన అప్పుడు మరో వుత్తరం వ్రాసారు. పనిమనిషి యిచ్చిన కవరు తీసికొని మంచంమీద వాలిపోయింది. స్వప్నకి వుత్తరం చదవాలనిపించలేదు. రెండు నిమిషాలు అలాగే కవరు చూస్తూ వుండిపోయింది కాని సుధాకర్ ఏమిటి వ్రాసాడోనని మనస్సు ఆరాట పడడంతో కవరు చింపి వుత్తరం చదవసాగింది. డియర్ స్వప్నా ! నువ్వు ఎలా వున్నావు ? నీ లేఖ రాకపోతే నాకు బాధగావుంది. నీమాటలు, బాబువుసులూ లేఖలో నాకు వినిపించాలి. నీ లేఖ అందుకుంటే నిన్ను చూసినట్లే వుంటుంది. తెలుసా ? బాబు నీపోలికే అనివ్రాసావు. నాకుతెలుసు స్వప్నా ! వాడు అదృష్టవంతుడు. నేను పంపించిన ఆటసామానులు చూసి ఏమన్నాడు ? ఇక చదవలేక పోయింది స్వప్న కాగితాన్ని గుండెకు హత్తుకొని కళ్ళను గట్టిగా మూసేసు కుంది.

ఆమే హృదయంలో సుధాకర్ రూపం మెదిలింది. ఆమె మూగ మనస్సు అతనిలో ఎవేవో మాట్లాడింది. అప్రయత్నంగానే ఆమె తలపుల్లో గతం కదులాడింది. పార్కులో సుధాకర్ కోసం ఎదురుచూస్తు కుర్చుంది తను. ఏవో భయాందోళనలు, ఏవేవో పిచ్చి, పిచ్చి వూహాలు వస్తు_న్నాయి. నిజంగా సుధాకర్ తనను ప్రేమిస్తున్నాడా ? ఏదో రకం వంచన కాదుకదా ? తనకంటు తనవాళ్ళేవరు లేరు నిజంగా ఈ ఎకాకిని తన దాన్ని చేసుకుంటాడా ? ఆలోచిస్తున్న స్వప్న వెనుకనుంచి రెండు చేతులు మృదువుగా కళ్ళు మూసెసరికి వులిక్కిపడింది. "దేవిగారు నాకోసం నిరీక్షిస్తునారన్న మాట" ఇంకో గంట దేవరవారు ఆలస్యం

చేస్తే యింటికి వెళ్ళిపోదాం అనుకుంటూ కోపాన్ని అభినయించింది స్వప్న. «ఆఫీసులో పని ఎక్కువగా వుండి రావటం లేటయింది. స్వప్న చేతులు తన చేతుల్లోకి తీసుకుంటూ అన్నాడు. "ఏమిటో నాకు రోజు రోజుకూ ఏదో భయంగా వుంటోంది." "ఎందుకు పిల్లి ఎత్తుకుపోతుందనా ! నీకు అంతా పరిహాసమే. విధి భయంకరంగా మనని విడదీస్తుందేమో అలా జరిగితే నాకు నువ్వు దూరమైతే నువ్వులేని నా బ్రతుకు భారమైతే ! ఆపు స్వప్నా ఏమిటి ? నీ పిచ్చి ఊహాలు మన అనురాగ బంధాన్ని ఏ విధి తెంచేయ లేదు స్వప్నా. నీకోసం లోకాన్నే ఎదిరిస్తాను అన్నాడు ఆమెకళ్ళ లోకి ప్రేమగాచూస్తూ అనటమేకాదు. అమాటను అక్షరాలా నిజంచేసాడు. ఐశ్వర్యంలోనూ, కులంలోను అతనికి తగని తన కోసం, అతని వారందరినీ విడిచి తనని చేపట్టాడు. అతన్ని సన్నిధిలో స్వప్నా బ్రతుకులో అమృతపు జల్లుకురిసింది. చిన్ననాడే తల్లి దండ్రుల్ని పోగొట్టుకున్న స్వప్న అమ్మమ్మ చేతులో పెరిగింది. మనుమరాలే సర్వస్వంగా భావించింది. ఎంతో ప్రియాసపడి స్వప్నకు బి. ఎ. వరకూ చదివించింది. స్వప్న, సుధాకర్‌లను చూసి ఎంతో మురిసిపోయింది. స్వప్న నీ గురించి చెపుతుంటే నమ్మలేక పోయేదాన్ని బాబు' నిజంగా నువ్వు ఆదర్శ యువకుడివి. మా స్వప్న అదృష్ట వంతురాలు. కలకాలం సుఖంగా వుండండి. అని దీవించింది తన అమ్మమ్మ తొందరగా నాచేతుల్లో ఓబాబుని పెట్టండర్రా అనేది నవ్వుతూ ! సుధాకర్ చిలిపిగా చూసేవాడు. స్వప్నకు ఆమాట సిగ్గు కలిగించేది. అక్కడనుంచి తుర్రుమనేది. సుధాకర్ తనవెంటే వచ్చి, నిజమే స్వప్నా !

నువ్వు అమ్మమ్మ మాటను త్వరగా నిజంచేయ్యాలి అనేవాడు. “అప్పుడే ఒద్దు బాబూ, నే నింకా చిన్న పిల్లను. నన్నమ్మను చేయకండి” అనేది తను· కాదు స్వప్నా మనకు త్వరగా చిన్న పాపాయి కావాలి, పోలికలన్నీ నీలాగే వుండాలి సుమా ! అసలు నిన్ను పెళ్ళిచేసుకున్నది-నీలాంటి అందమైన పాపాయి కోసమె సుమా ! అనేవాడు అతను. అందుకే అతనికీ భయంకర నిజాన్ని రాయలేక పోయింది. గతం, వర్తమానం స్వప్నను కలవర పెడుతున్నాయి. ఆలోచిస్తే భవిష్యత్తు కూడ భయంకరంగానే తోస్తోంది స్వప్నకు. తనీ నిజాన్ని దాచినందుకు సుదాకర్ ఏమనుకుంటాడు తనని క్షమిస్తాడా ? అసలు తను ఎందుకిలా చేస్తుంది ? నిప్పులాంటి నిజాన్ని సుధాకర్ దగ్గర, రహస్యంగా ఎలా వుంచగలిగింది. భయంకరమైన ఆ నిజాన్ని అతని కెందుకు రాసేయలేక పోయి ది ? అతను తనని అర్థం చేసుకుంటాడా ? అసలు తనెందుకిలా చేసింది ? స్వప్న వేడి నిట్టూర్పు విడిచింది. యికనైనా ఈ విషయం శ్రీవార్కి వ్రాసేస్తె తన మనస్సు తేలిక పడుతుందేమో ! అనుకుంది స్వప్న వెంటనే కాగితం, కలం తీసుకుంది. విషయమంతా సుధాకర్‌కు వ్రాసింది. కాని పోస్టుచేయ్యటానికి ఆమె మనస్సు అంగీకరించలేదు. యిప్పుడా విషయం తెలిస్తే సుధాకర్ భరించగలడా? అతను వచ్చేదాక ఈ బాధను తను ఒంటరిగా భరించవలసిందే. అతని ఊహల్లో అందంగా పెరుగుతున్న బాబు, అతనిమనస్సులో ఆనందాన్ని నింపుతున్న బాబు ఈ లోకంలోనే లేడని, కళ్ళు తెరచిన రెండు, మూడు గంటలకే కన్న తల్లి ఒడిలోంచి మృత్యు దేవత తన ఒడిలోకి లాక్కు-

పోయిందని తెలిస్తే మేమయిపోతాడు తను. అమెరికాలో అతని ట్రైనింగ్ పూర్తి చేయగలడా ? అందుకే స్వప్న ఈ నిజాన్ని అతనికి తెలియ నీయకుండా వుంచడం. అతను వచ్చేవరకు ఏది యేమైనా యీ నిజాన్ని రహస్యంగానే వుంచాలి. అందుకే వుత్తరాన్ని పోస్టు చెయ్యలేక పోయింది స్వప్న సుధాకర్ అమెరికా వెళ్ళిన కొద్దిరోజులకే తను తల్లిని కాబోతున్నట్టు తెలుసుకుంది. స్వప్న ఎంతో ఆనందంగా శ్రీవారు సుధాకర్‌కు వ్రాసింది. తను రోజకోక వుత్తరం వ్రాస్తుండేవాడు సుధాకర్. స్వప్నా నీ ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకో మనకు పుట్టబోయే బాబు అందంగా ఆరోగ్యంగా వుండాలి, నా వుహలన్ని ఎప్పుడూ మనబాబు చుట్టూ తిరుగుతూన్నాయి సుమా ! నా కలలన్ని త్వరలో ఫలించబోతున్నాయి. నా కమ్మని కలలకు రూపంయిచ్చే దేవతవు నువ్వు-నేను మన ఊరు వచ్చేసరికి మనబాబు బోసినవ్వులతో స్వాగతం పలకాలి. పుట్టబోయె బాబుని గురించి తాను ఎన్ని కలలు కంటున్నదీ లేఖలద్వారా తేలియచేశాడు తనకు నెలలు నిండుతున్నకొద్ది స్వప్నకు ఏదో భయంగా వుండేది. అమ్మమ్మకూడ తనను ఒంటరిదాన్నిచేసి ఈ లోకంనుంచి వెళ్ళిపోయింది. సమయానికి సుధాకర్ కూడ దగ్గరలేడు. స్వప్న ప్రసవించటానికి నాలు రోజులు ముందుగా సుధాకర్ దగ్గర్నుంచి భయంకరమైన వుత్తరం స్వప్నకి పీడకలవచ్చింది. త్వరలో మనల్ని అమ్మనాన్నల్ని చేయబోయె మనబాబు పుట్టిపుట్టగానే ఈ లోకంలోంచి వెళ్ళిపోయినట్లు" ఈ కల ఎప్పటికి నిజం కాకూడదని నేను ప్రార్థించని దైవంలేదు. నిజంగా అలా జరిగితే నాకి లోకమే శూన్యం స్వప్నా.

యెందుకో నాకు తెలియకుండాన్నే బాబుమీద యెన్నో ఆశలు పెంచుకున్నాను. ఏదో భయంగావుంది. అందుకే ఆ పీడ తల్చుకుంటేనే యిప్పటికే భయంగానేఉంది స్వప్నా. శ్రీవారి ఉత్తరం చూసిన స్వప్న కన్నీటిని ఆపుకో లేక పోయింది. అలా ఏప్పటికీ కాకుడదని తాను ఎన్నో దేవుళ్ళకి మొక్కుకుంది ఆ దంపతుల మొర వినపడ లేదేమో! మృత్యు దేవతను యెదిరించ లేకపోయాడా దేవుడు. సుధాకర్ కలనిజమయి పోయింది. కలకే అంతగా బాధపడిన తన సుధాకర్ నిజంగా అలాగే జరిగిందని తెలిస్తే భరించగలడన్న నమ్మకం లేదు స్వప్నకు. అందుకే బాబు క్షేమంగా ఉన్నట్టె వ్రాస్తు వచ్చింది. అతను వచ్చేవరకు అలాగే వ్రాయాలనుకుంది. కాని సుధాకర్ వచ్చేక మన బాబు ఏడని అడిగితే ఎంచేప్పాలో ఎలా చెప్పాలో యెప్పుడూ తను ఊహించలేదు. పదిరోజుల్లో తను వస్తున్నట్లు సుధాకర్ వ్రాసేసరికి భయంతో కంపించి పోయింది. యిప్పుడు తనేం చేయాలి తన సుధాకర్‌కు యేంచెప్పాలి. ఆలోచనలతో పిచ్చిదానిలా అయిపోయింది స్వప్న పదిరోజులు. పదిరోజుల్లో వచ్చేస్తాడు సుధాకర్. కాలచక్రంలో గిరున తిరిగిపోతాయి పది రోజులు. తన యెదురుగా సుధాకర్. స్వప్నా బాబుయేడి మనల్ని "అమ్మ నాన్నల్ని చేసిన ఆచిన్నారి ఎక్కడ, తన చేతుల్ని అతని చేతుల్లోకి తీసుకొంటు ఆత్రంగా అడుగుతున్నాడు. స్వప్న మౌనంగా కన్నీరు కారుస్తూ నిలబడిపోయింది. నిన్నే ! స్వప్నా ! బాబు ఎక్కడ ? నాబాబుని ఎంచేసావు ? నిలదీసి అడిగాడు తను. స్వప్న కెవ్వున కేకతో పడిపోయింది. " ఎమయింది అమ్మగారు " లోపలికివచ్చి స్వప్నని ఎత్తిపట్టుకుంది పనిమనిషి "నాకు ఏమయింది లక్ష్మి?

యిల్లంతా కలియ చూస్తూ అంది స్వప్న. “కల గన్నారేమో అమ్మా” మీ కేక వినిపించి యిలా వచ్చినా” అంది స్వప్నకు టీకప్పు అందిస్తు హమ్మయ్య! వచ్చింది కలే. ఆక్షణం స్వప్న మనస్సు తేలిక పడింది.

“ఏమిటో అమ్మగారు ! అసలు మీరు సుధాకర్, బాబుకు విషయమంతా ముందే రాసేయవలసింది. రోజు రోజుకూ మీ బాధ చూడలేకుండా ఉన్నాను. “ఏమిటోనే లక్ష్మి ! ఈ నిజాన్ని సుధాకర్ ఒంటరిగా భరించలేడని పించింది. వ్రాయ లేకపోయాను. స్వప్నకళ్ళు వెచ్చటి కన్నిటిని వర్షిస్తున్నాయి. బాధ పడకండమ్మా ! ఇందులో మీ తప్పేముంది. సుధాకర్ బాబు మిమ్ములను అర్ధం చేసుకుంటారు. భగవంతుడున్నాడు. “భగవంతుడు అనే పదం వినేసరికి స్వప్న మనస్సు ఏదోలా అయిపోయింది. తన మొర భగవంతుడు వినేఉంటే ఇలా జారిగేదా ? తను పదినెలలు మోసి కన్నబాబు తనకు దక్కకుండా పొయే వాడా ? ఈ విషమ పరిస్థితిని ఎదుర్కొ వచ్చేదా ? అని ఆలోచిస్తోంది స్వప్న. అమ్మగారు ఏమిటిలా ఆలోచిస్తున్నారు. లేచి భోజనం చేయ్యండి. వడ్డించేస్తాను అంటూ వంటిట్లోకి నడిచింది లక్ష్మి. లక్ష్మి, స్వప్నకు పనిమనిషి మాత్రమేకాదు. ప్రాణ సమానం. నిజానికి లక్ష్మి దగ్గర లేకపొతే ఈ పరిస్థితిలో తను ఏమైపొయేదో ! చదువు లేకపోయినా ఎదుటి మనిషిని అర్ధంచేసుకొనే హృదయం సంస్కారం వున్నాయి లక్ష్మికి. పనిమనిషి అయినా లక్ష్మి అన్ని విషయాలలోను స్వప్నకు తోడుగా ఉంటుంది. కాలప్రవాహంలో మరో వారం రోజులు గడిచి పోయాయి. స్వప్న మనస్సు క్షణ, క్షణానికి భారమై పోతుంది. ఇక సుకధార్ వస్తాడు

ఎంతో ఆనందం మనస్సులో నింపుకొని బాబుకోసం, వాడి బోసి నవ్వుతో మైమరిచి పోవాలని ఎన్నో కలలు కంటూ వస్తాడు. తనబాబు ఈ లోకంలో లేడని తెలిస్తే ఏమయి పోతాడు ? బాబు మీద అతను పెట్టుకున్న ఆశలన్ని కూలిపోతే ఎలా భరించగలడు ? ఏందుకిలా చేసావు స్వప్నా? అని అడిగితే తనేం చెప్పాలి.

"టెలిగ్రాం" అన్న కేకతో ఆలోచనా లోకంనుంచి తేరుకుంది స్వప్న. వణుకుతున్న చేతులతో సంతకం చేసి అందుకుంది. "ఆశా సీరియస్" అనిఉంది ఏమైవుంటుందో ! తను ఆశాను కలుసుకొని రెండు సంవత్సరాలు కావస్తున్నది. సంవత్సరంనుంచి ఆశా దగ్గరనుంచి ఉత్తారాలు లేవు. ఇప్పుడు హటత్తుగా ఈ టెలిగ్రాం ! ఏమైఉంటుందో ? వెంటనే ఆశాను చూడాలి· వెంటనే విజయవాడ బయలుదేరింది స్వప్న. ఆశ అడ్రసు తీసుకుని వాళ్ళ యింటికి చేరుకుంది. ఆశ ఓ చిన్న గదిలో ఒంటరిగా ఉంటోంది. గదికి తాళం వేసేఉంది. యిరుగు పొరుగు వాళ్ళను కనుక్కొని ఆశ కోసం హస్పిటలుకు వెళ్ళింది. తన వాళ్ళెవరు దగ్గర లేకపోవటంతో యిరుగు పొరుగు వాళ్ళు హస్పిటల్లో సహాయంగా ఉండటం చూసి ఆశ్చర్య పోయింది స్వప్న. స్వప్నకు ఆశ పరిస్థితి యేమి అర్ధంకాలేదు. స్వప్న ఆశా ప్రక్కన కూర్చుంది. ఆశకు తెలివిలేదు. ఆశాను చూస్తె స్వప్నకు కన్నీళ్ళు వచ్చేయి. "యెం జరిగింది ?" ఆశ ప్రక్కనే ఉన్న సరళ నుద్దెంచి అడిగింది. మొన్న ఆఫీసు నుండి వస్తుండగా ఏక్సీడెంటు అయింది. ఈమే బ్రతుకు తుందన్న నమ్మకం డాక్టర్లకే పోయింది· "ఆశ అమ్మనాన్నా రాలేదేం" ?

స్వప్న ప్రశ్నకు ఆశ్చర్య పోయింది సరళ. "అమ్మా నాన్నా!" "ఆశాకా"? తనకు తనవాళ్ళెవరూ లేరంది. తెలివి వచ్చినప్పుడల్లా మిమ్ములను కలవరించింది. మీరు తప్ప తనకెవరూ లేరంది."

సరళ ధోరణి అర్థం కాలేదు స్వప్నకు. ఆశ తనకు ప్రాణ స్నేహితురాలే. తల్లి తండ్రులు, తమ్ముళ్ళు, చెల్లెల్లు అందరూ వున్నారే ఆశాకు మరి యిదేమిటి యిలా అంటుంది? అనుకుంది. "అక్కయ్యా! ఆ బాబు ఏడుస్తున్నాడు. పాలు పడతావా ?" పది పన్నెండు సంవత్సరాల అబ్బాయి ఒక పసిబిడ్డను ఎత్తుకొని సరళ దగ్గర నిలబడ్డాడు. మవునంగా బాబుని అందుకొని బాబుకి పాలు పట్టింది. ఆ చిన్నారి బాబుని పిచ్చిగా చూస్తు ఉండిపోయింది స్వప్న. తన బాబు కాడు కదా ! తన బాబు ఎలా అవుతాడు. వాడు పుట్టగానే తనను వదిలి వెళ్ళిపోయేడు. తన బాబే బ్రతికి వుంటే అచ్చం యిలాగే ఉండేవాడు. ఈ తల్లి ఎంత అదృష్టవంతురాలు. ఒ అందాల బాబున్నాడని, బోసి నవ్వులతో, చూపులతో నాన్నా ! అంటూ స్వాగత మిస్తాడని ఎన్నెన్నో ఊహిస్తుంటాడు సుధాకర్ అసలు ఏరోజూ తన ఒడిలో బాబు లేడు. తొలిసారిగా తల్లినిచేసి, దుర్భరమైన గర్భసోకం తనకు మిగిల్చి వెళ్ళిపోయాడు బాబు. తన నోముల ఫలమింతే ! స్వప్న కళ్ళలో నీరు నిండింది.

"బాధపడకండి స్వప్నగారు ! ఈ పసివాడు అదృష్టవంతుడై తే ఆశ తప్పక బ్రతుకుతుంది". సరళ మాటకు వులిక్కి పడింది. స్వప్న ఈ బాబు, ఆశ బిడ్డా ! ఆశకు పెళ్ళైన సంగతే తనకు తెలీదె మరి ! ఆశ భర్త ఎంచేస్తున్నాడు అనుకుంది స్వప్న. "ఒక్క నిమిషంలో వచ్చేస్తాను బాబుని

చూస్తుండండి." బాబుని స్వప్న ఒడిలో పెట్టి బయటకు వెళ్ళిపోయింది సరళ బాబు తన ఒడిలో ఉంటే ఏదో అని ర్వచనీయమైన అనుభూతి కలిగింది స్వప్నకు. ఆ పసి వాడిని చేతుల్లోకి తీసుకొని హృదయానికి హత్తుకుంది. బాలకృష్ణుడిలా ఉన్నాడు. బోసినవ్వులతో స్వప్నను పలక రిస్తున్నాడు బాబును మరింతగా పెనవేసుకొని ముద్దుల వర్షం కురిపించింది. ఆశను బ్రతికించడానికి ఎంతో ప్రయ-త్నంచేస్తున్నారు డాక్టర్లు. చివరకు ఆశకు కొద్దిగా తెలివి వచ్చింది. ఆమెదగ్గరగా వెళ్ళిందా స్వప్న. ఆశ స్వప్నను చూడడానికి ప్రయత్నించిది ఆమెతో ఏవేవో మాట్లాడ బోయింది. కాని భగవంతుడు ఆమెకు అవకాశం ఇవ్వలేదు శక్తినంతాకూడ దీసికొని నెమ్మదిగా ఓ కాగితం స్వప్న చేతుల్లో వుంచిది. ఎన్ని అఖండ విజయాలను సాధించినా మానవుడు విధిని ఎదిరించ లేడు. ఆమాటే మరోసారి రుజువయింది ఆవిషయంలో ఆమెని బ్రతికించాలని డాక్టర్లు చేసిన ప్రయ-త్నాలన్ని విఫలమయ్యాయి మూడు నెలల పసివాడిని ఈ లోకంలో ఒంటరిగా వదిలి వెళ్ళిపోయింది ఆశ. ఈ దృశ్యన్ని చూస్తుంటే స్వప్నకు ఏదో తెలియని వైరాగ్యం కలిగింది. ఏమిటి ఈ మానవ జీవితం ? ఎంత విచిత్రమైనది సృష్టి ? ఏవో ఆలోచిస్తు ఆశ యిచ్చిన కాగితం చదవ సాగింది. "ప్రియమైన స్వప్నా ! ఒక సంవత్సరంనా, నీకు ఎన్నో సార్లు ఎన్నెన్నో విషయాలతో లేఖలో వ్రాయాలను కున్నాను. కాని చివరసారిగా నీకు యిలా వ్రాయవలసి వస్తుందనీ అనుకోలేదు. తల్లిదండ్రుల నీడలో అమయకంగా

పెరిగిన నేను. ఒక మగవాని చేతిలో మోసపోయాను. నా వాళ్ళందరికి దూరమయ్యాను. నాకు నేను జీవితాన్ని ముగించాలనుకున్న సమయంలో తల్లిని కాబోతున్నానని తెలుసుకున్నాను. ఎట్టి పరిస్థితులనైనా ఎదుర్కొని, నా బిడ్డను ఆదర్శవంతంగా పెంచాలను కున్నాను. వెంటనే నాకు ఉద్యోగం వచ్చినప్పుడు. భగవంతుడు నా మొరాలకించాడని మురిసిపోయాను ఓ చక్కని బాబుకు తల్లినై నప్పుడు అమాతే అనుకున్నాను. ఇలా జరుగుతుందని భగవంతుడు నా బాబుని ఒంటరి వానినిచేసి నన్ను తీసుకు వెళ్ళిపోతా-డనుకోలేదు. నాకే లోకంలో ఎలానూచోటులేదు. నా బాబు బాధ్యత ఇక నీదే ! ఏ అనాధశరణాలయం లోనో వాణ్ణి చేర్పించు. ఇక ఏమీ వ్రాయలేను. ఉత్తరం చదవటం ముగించిన స్వప్న దుఃఖన్ని ఆపుకోలేక పోయింది అశా ! అంటు వెక్కి, వెక్కి ఏడ్చింది. బాబుని గుండెకు హత్తుకుంది. ఇంతలో ఒక మెరుపులాంటి వూహ తట్టింది.

బాబుని ఎత్తుకొని హాస్పిటలునుండి బయలుదేరింది. ఇంతవరకూ తన మనస్సులో చెలరేగుతున్న అలజడంతా ఒకసారిగా మాయమై పోయింది. స్వప్న మనస్సు దూది పింజలా గాలిలో తెలిపోయింది. తల్లిలేని బాబుకు తను తల్లి అయింది. ఇప్పుడు తనకు ఎంతో తృప్తిగా ఉంది. బాబుని తీసికొని ఎరోడ్రోమ్‌కు వెళ్ళింది. భగవంతుడు డిచ్చిన ప్రేమ కానుకతో మరో అరగంటలో సుధాకర్ వస్తాడు.

★